గర్జనపల్లి ఎంపిటిసిగా హేమ ఏకగ్రీవం

మనతెలంగాణ/హైదరాబాద్: స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవం ప్రారంభమైంది. టిఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు పార్టీ నాయకుల కృషి ఫలిస్తోంది. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంలోని గర్జనపల్లి ఎంపిటిసి స్థానం ఏకగ్రీవమైంది. వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి ఎంపిటిసి స్థానం ఎస్‌సి (మహిళ) ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో మొదటి ఏకగ్రీవంగా నిలిచింది. స్థానిక సర్పంచ్ గొర్రె కరుణ గ్రామపెద్దలు, వివిధ పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహించి టిఆర్ఎస్ నుంచి పోటీకి సిద్ధమైన ఇసంపల్లి హేమను ప్రకటించారు. పార్టీలకతీతంగాగ్రామస్తులంతా హేమకు మద్దతు తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులతో కలిసి హేమ ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఒకే నామినేషన్ దాఖలు కావడంతో హేమను ఏకగ్రీవంగా ప్రకటించారు.హేమ గతంలో సర్పంచ్‌గా,ఎంపిటిసిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం ఏకగ్రీవంగా ఎన్నికై తొలి రికార్డును సొంతం చేసుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వము
ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాద్, టిఎస్.
టెండరు ప్రకటన
Rc. No. MISL/OGH/2019, తేది: 20.04.2019
హైదరాబాద్ ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌కు 2019-2021 కొరకు వాషింగ్ ఐటమ్స్ మరియు ఎలక్ట్రికల్ ఐటమ్స్, ఇతరత్రా ఐటమ్స్ సరఫరా కొరకు అర్హతగల/ పేరొందిన ఏజెన్సీలు/ డిస్ట్రిబ్యూటర్లు/ డీలర్ల నుండి సీలు వేసిన టెండర్లను కోరుచున్నారు. టెండరు షెడ్యూలు రూ. 1,000/- + 02.05.2019 నుండి 10.05.2019 వరకు ఉ. 10.30 గం॥ల నుండి మ. 3.30 గం॥ల వరకు 12% జిఎస్‌టితో చెల్లించి హాస్పిటల్ నుండి పొందవచ్చును. సీలు వేసిన టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరి తేది: 13.05.2019 సా॥గం॥ 4.00ల వరకు. అట్టి సీలు వేసిన టెండర్లను తేది: 15.05.2019న మ. 12.30గం॥లకు తెరువబడును.
సం/- సూపరింటెండెంట్, ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాద్
DIPR Ro No. 43-DP/CL/ADVT/1/2019-20, Dt: 24.04.2019

hmda
హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ
(G.O.Ms. No.42, తేది : 15.04.2019)
http://hmda.gov.in
సం/- మెట్రోపాలిటన్ కమిషనర్ తరపున, HMDA

tanla
తాన్లా సొల్యూషన్స్ లిమిటెడ్
CIN: L72200TG1995PLC021262
02/2019-20 బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశ ప్రకటన
www.tanla.com
www.bseindia.com
www.nseindia.com
ప్రదేశం: హైదరాబాద్
తేది: ఏప్రిల్ 24, 2019

సిండికేట్ బ్యాంక్
సిండికేట్ బ్యాంక్
డిమాండ్ నోటీసు
తేది: 24.04.2019, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, సిండికేట్ బ్యాంక్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కొరకు)
తేది: 22.04.2019
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మంత్రి ఎర్రబెల్లికి చినజీయర్‌స్వామి ఆశీస్సులు

మన తెలంగాణ/జనగామ ప్రతినిధి : వరంగల్‌లో జరిగే డాక్టర్ నల్లాన్ చక్రవర్తుల రఘునాథాచార్యుల 94వ తిరునక్షోత్రవ వేడుకల్లో పాల్గొనేందుకు వెళుతున్న శ్రీతిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామిని భువనగిరి జిల్లా రాయగిరి వద్ద తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రోడ్డుపై ఆగి జీయర్‌స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా జీయర్‌స్వామి ప్రజాసేవలో నిమగ్నమైన దయాకర్‌రావు ప్రయత్నాలన్నీ సఫలీకృతం కావాలని ఆశీర్వదించారు. ఆయనవెంట పలువురు నాయకులు ఉన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ టి అంజయ్య దివంగత మణెమ్మల మనవరాలు గూడల పుష్పలత,గూడల హరినాథ్ రెడ్డిల కుమార్తె సౌమ్యరెడ్డి పెళ్లికి ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు. నారాయణఖేడ్ ఎంఎల్ఏ మహా భూపాల్ రెడ్డి కుమారుడు రేషన్ రెడ్డితో సౌమ్య రెడ్డి పెళ్లి జరిగింది. హైదరాబాద్‌లోని ఓం కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ పెళ్ళికి సిఎం కెసిఆర్ తోపాటు టిఆర్ఎస్ సెక్రటరీ జనరల్ కేశవరావు,హరీష్ రావు,రోశయ్య, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

కొనుగోలు... చెల్లింపుల్లో జాప్యం వద్దు

- రైతులకు అండగా సిఎం కెసిఆర్
- రికార్డు స్థాయిలో అన్నిరకాల పంటలను ప్రభుత్వమే కొనుగోళ్లు చేసింది
- అధికారులకు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం

మనతెలంగాణ/హైదరాబాద్ : మద్దతు ధర విషయంలో రైతులు ఎక్కడా ఇబ్బంది పడకూడదని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలుచేయాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అధికారులతో జరిపిన సమావేశంలో మంత్రి వారికి ఆదేశాలను జారీ చేశారు. సరుకులు కొన్న తరువాత కాలయాపన లేకుండా రైతులకు చెల్లింపులు జరపాలని ఆయన అధికారులకు సూచించారు. సిఎం కెసిఆర్ సూచనల మేరకు తెలంగాణలో రైతులు పండించిన అన్ని రకాల పంటలను మద్ధతు ధరకు కొనుగోలు చేసేందుకు ఆదేశాలు జారీ చేసినట్టు ఆయన తెలిపారు. సరుకులు కొనుగోలు చేసిన వెంటనే ట్రక్ షీట్లు తయారు చేసి గోదాములకు వెంటనే చేర్చి వాటి వివరాలను సంబంధిత కొనుగోలు సంస్థలకు అందచేయాలన్నారు. తద్వారా రైతులకు డబ్బులు చెల్లించడంలో జాప్యం జరగకుండా ఉంటుందని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కొన్ని రకాల పంటలకే మద్ధతు ధర ఇస్తుందని, అది కూడా పండుతున్న పంటకు, మద్ధతు ధర కింద కొనే దానికి భారీ వ్యత్యాసం ఉంటుందన్నారు. దీంతో రైతులు నష్టపోకుండా తెలంగాణ ప్రభుత్వం కేంద్రం నిర్ణయించిన ధరకే పంటలను కొనుగోలు చేస్తుందన్నారు. మద్ధతు ధర లేని పంటలను కూడా తెలంగాణ ప్రభుత్వం సొంతంగా కొనుగోలు చేస్తుండడం గొప్ప విషయమన్నారు. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన వివిధ పంటలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

కందులు

2 లక్షల 77 వేల 674 హెక్టార్లో కంది సాగు చేయగా, 2 లక్షల 99 వేల 888 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశారు. కేంద్రం 70,300 మెట్రిక్ టన్నుల మద్ధతు ధరకు కొనేందుకు అనుమతినిచ్చింది. క్వింటాలుకు రూ.5,675 ప్రకారం రూ.398.15 కోట్లు వెచ్చించి టిఎస్ మార్క్‌ఫెడ్ 102 కొనుగోలు కేంద్రాల ద్వారా 60,148.036 మెట్రిక్ టన్నులు, హాకా 20 కొనుగోలు కేంద్రాల ద్వారా 10,010,135 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. పంట దిగుబడి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు నష్టపోకుండా తెలంగాణ ప్రభుత్వం సొంతంగా రూ.140.34 కోట్లతో మార్క్ ఫెడ్ ద్వారా 21,677.37 మెట్రిక్ టన్నులు, హాకా ద్వారా 3,052.55 మెట్రిక్ టన్నులు, మొత్తం 24,729.92 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసింది.

మొక్కజొన్న

మొత్తం 4,61,645 ఎకరాల్లో మొక్కజొన్నను సాగుచేయగా 170,80,86.5 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశారు. దీనికి కేంద్రం మద్ధతు ధర కింద కొనుగోలుకు అనుమతించడం లేదు. పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే క్వింటాలుకు రూ.1700 మద్ధతు ధర చెల్లించి మార్క్ ఫెడ్ ద్వారా 296 కొనుగోలు కేంద్రాల్లో రూ.708.09 కోట్లతో 4 లక్షల 16 వేల 521.94 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసింది.

జొన్నలు

మొత్తం 34,202 ఎకరాల్లో జొన్నపంటను సాగుచేయగా 36,938 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశారు. మార్క్ ఫెడ్ 3 కొనుగోలు కేంద్రాల్లో రూ.2430 మద్ధతు ధరతో పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే రూ.0.42 లక్షలతో 174.5 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసింది.

శనగలు

మొత్తం 1,03,897 ఎకరాల్లో సాగు చేయగా 1,14,7,060 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశారు. రూ.4,620 మద్ధతు ధర కింద 34,500 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు కేంద్రం అనుమతినిచ్చింది. మార్క్ ఫెడ్ ద్వారా 45 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రూ.159.39 కోట్లతో మొత్తం 34,500 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా మరో 103.43 కోట్లు వెచ్చించి 22,388.05 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసింది.

పొద్దు తిరుగుడు

మొత్తం 2,030 హెక్టార్లలో సాగు చేయగా 2,600 మెట్రిక్ టన్నుల దిగుమతి వస్తుందని అంచనా వేశారు. కేంద్రం క్వింటాలుకు రూ.5,388 మద్ధతు ధరతో 750 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు అనుమతినిచ్చింది. మొత్తం 8 కొనుగోలు కేంద్రాలతో పాటు మార్క్ ఫెడ్ ద్వారా రూ.4.04 కోట్లతో 750 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా రూ.9.56 కోట్లతో 1,775 మెట్రిక్ టన్నులను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది.

మినుములు

3,607 హెక్టార్లో మినుములను సాగు చేయగా 2,965 మెట్రిక్ టన్నుల దిగుబడిని అంచనా వేశారు. కేంద్రం మద్ధతు ధర రూ.5,600 ప్రకారం 963 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు అనుమతి ఇవ్వగా మూడు కేంద్రాల ద్వారా మార్క్ ఫెడ్ రూ.5.39 కోట్లతో 963 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసింది. ఇక రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా రూ.6.97 కోట్లు వెచ్చించి 1245.25 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసింది.

టిఆర్ఎస్ ఆస్ట్రేలియా మహిళా విభాగం నాయకురాలికి జడ్పిటిసి టికెట్

ఇది సంతోషకర విషయం, పార్టీలో పనిచేసిన వారికి కెసిఆర్ సరైన గుర్తింపునిస్తున్నారు : కాసర్ల నాగేందర్ రెడ్డి

మనతెలంగాణ/హైదరాబాద్ : టిఆర్ఎస్ ఆస్ట్రేలియా మహిళా విభాగం నాయకురాలికి ఖానాపూర్ జెడ్పీటిసి టికెట్‌ను టిఆర్ఎస్ పార్టీ కేటాయించిందని, ఇది సంతోషకర విషయమని టిఆర్ఎస్ ఆస్ట్రేలియా విభాగం అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి పేర్కొన్నారు.హేమలత సాయిరాం ఉప్పు ఖానాపూర్ జెడ్పీటిసి అభ్యర్థిగా నామినేషన్ వేశారని ఆయన పేర్కొన్నారు. గులాబీ జెండాను ఆస్ట్రేలియాలో రెపరెపలాడించి, కెసిఆర్‌కు ఉద్యమ సమయం నుంచి వెన్నుదన్నుగా నిలిచిన టిఆర్ఎస్ ఆస్ట్రేలియా మహిళా విభాగం నాయకురాలు హేమ సాయిరాం ఉప్పు ఖానాపూర్ జెడ్పీటిసి టిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం గర్వంగా ఉందని టిఆర్ఎస్ ఆస్ట్రేలియా విభాగం అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి పేర్కొన్నారు. టిఆర్ఎస్ ఆస్ట్రేలియా తరపున హేమసాయిరాం ఉప్పుకి టిఆర్ఎస్ పార్టీ తరపున టికెట్ ఇప్పించిన కల్వకుంట్ల కవితకు, ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. టిఆర్ఎస్ ఆస్ట్రేలియా ఆవిర్భావం నుంచి పనిచేసిన హేమలత సాయిరాంకు పార్టీ సరైన గుర్తింపునిచ్చిందన్నారు. కష్టపడే వారికి కెసిఆర్ పార్టీలో సరైన గుర్తింపునిస్తున్నరనడానికి నిదర్శనం హేమలతనేనని, ఆమెకు అఖండ విజయం చేకూర్చాలని ఖానాపూర్ ప్రజలను నాగేందర్ రెడ్డి కోరారు.

నేడు అల్పపీడనంగా మారనున్న ఉపరితల ఆవర్తనం

48 గంటల్లో తుపానుగా మారే అవకాశం

మనతెలంగాణ/హైదరాబాద్ : హిందూమహాసముద్రం దానిని ఆనుకొని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతం ప్రాంతాల్లో 3.1 km ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం వలన హిందూమహాసముద్రం దానిని ఆనుకుని ఉన్న దక్షిణ బంగాళాఖాతం మధ్య ప్రాంతాల్లో శ్రీలంకకు ఆగ్నేయ దిశగా గురువారం (ఏప్రిల్ 25 వ తేదీన) అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. తదుపరి 36 గంటల్లో ఇది వాయుగుండంగా మారి శ్రీలంక తూర్పు తీర ప్రాంతం వెంబడి వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపునకు ప్రయాణించి తదుపరి 48 గంటల్లో తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక నుంచి దక్షిణ మధ్య మహారాష్ట్ర వరకు ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక మీదుగా 1.5 km ఎత్తు వద్ద ఉపరితల ద్రోణి కొనసాగుతోందని అధికారులు తెలిపారు. తెలంగాణలో బుధవారం రాత్రి, గురువారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బుధవారం పగటి ఉష్ణోగ్రతలు ఈ విధంగా నమోదయ్యాయి. ఆదిలాబాద్ 42 డిగ్రీలు, భద్రాద్రి కొత్తగూడెం 41, హైదరాబాద్ 39, జగిత్యాల 42, జనగాం, జయశంకర్ భూపాలపల్లి 41, జోగలాంబ గద్వాల్ 41, కామారెడ్డి 41, కరీంనగర్ 42, ఖమ్మం 41, కొమురం భీం ఆసిఫాబాద్ 42, మహబూబాబాద్ 40, మహబూబ్‌నగర్ 41, మంచిర్యాల 42, మెదక్ 42, మేడ్చల్ మల్కాజిగిరి 39, ములుగు 41, నాగర్ కర్నూల్ 41, నల్లగొండ 42, నారాయణపేట 41, నిర్మల్ 42, నిజామాబాద్ 42, పెద్దపల్లి 42, రాజన్న సిరిసిల్ల 41, రంగారెడ్డి 39, సంగారెడ్డి 40, సిద్దిపేట 41, సూర్యాపేట 42, వికారాబాద్ 41, వనపర్తి 41, వరంగల్ రూరల్ 41, వరంగల్ అర్బన్, యాదాద్రి భువనగిరి 41 డిగ్రీలుగా నమోదయ్యింది. కోస్తా ఆంధ్రలో రాగల మూడు రోజులు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని, రాయలసీమలో రాగల మూడురోజులు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

కిషన్‌రెడ్డికి బెదిరింపు కాల్

కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు

మన తెలంగాణ/హైదరాబాద్ : బిజెపి ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి మరోసారి బెదిరింపు ఫోన్‌కాల్ వచ్చింది. ఈ మేరకు కిషన్‌రెడ్డి బుధవారం ఉదయం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో ఓ అంగతకుడు ఫోన్ కాల్ చేసి కిషన్‌రెడ్డికి అంతుచూస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. కిషన్ రెడ్డి ఫిర్యాదు మేరకు కాచిగూడ పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. ఇదిలావుండగా గతంలోనూ కిషన్‌రెడ్డికి కొందరు అంగతకులు ఫోన్లో బెదిరింపులకు పాల్పడ్డారు.

సిండికేట్ బ్యాంక్
అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్
6-3-666, 1వ అంతస్తు, లుంబిని టవర్స్, నిమ్స్ ఎదురుగా, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500082. ఫోన్ & ఫ్యాక్స్: 040-23310215, 23310200. సెల్ నం. 9440905494.
ఇ-మెయిల్: armb.hyderabad@syndicatebank.co.in
స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కొరకు) (చట్టం-రూల్ 8(1) క్రింద అనుబంధము-4)
ప్రదేశం: హైదరాబాద్
తేది: 22.04.2019
సం/- అధీకృత అధికారి, సిండికేట్ బ్యాంక్, ఏఆర్ఎమ్ బ్రాంచ్, హైదరాబాద్

అటవీ ప్రాంతంలో జంతు గణన

మే 11, 12 తేదీల్లో నిర్వహణ

మనతెలంగాణ/హైదరాబాద్ : అటవీ ప్రాంతాల్లో నీటి వనరుల యాజమాన్యంపై దృష్టి పెట్టాలని అటవీ శాఖ ఉన్నతాధికారులు నిర్ణయించారు. అటవీ రక్షణ, రాష్ట్ర స్థాయి జంతుగణన, వేసవి చర్యలపై స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో అరణ్యభవన్‌లో బుధవారం అటవీ శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా అడవుల్లో జంతువుల కోసం నీటి వనరుల ఏర్పాట్లు, తీసుకుంటున్న చర్యలపై ఈ సందర్భంగా చర్చించారు. అటవీ రక్షణలో వలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కోరుతూ 2015 సంవత్సరం నుంచి అటవీ శాఖ ప్రతి సంవత్సరం స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహిస్తుండగా బుధవారం జరిగిన సమావేశం ఐదవదని అధికారులు పేర్కొన్నారు. రక్షిత అటవీ ప్రాంతాలతో పాటు, ఇతర అటవీ ప్రాంతాల్లో కూడా నీటి వనరుల యాజమాన్యంపై దృష్టి పెట్టినట్లు అధికారులు తెలిపారు. రక్షిత అటవీ ప్రాంతాల్లో రెండు కిలోమీటర్ల వ్యాసార్థంలో, ఇతర అటవీ ప్రాంతాల్లో మూడు కిలో మీటర్ల వ్యాసార్థంలో నీటి వనరులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వారు వెల్లడించారు. 145 సోలార్ బోర్ వెల్స్ ప్రస్తుతం పనిచేస్తున్నాయని, ఈ ఏడాది మరో వంద కొత్తగా ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. సహజ నీటి వనరులను రక్షిస్తూనే, అవి లేని చోట్ల కృత్రిమంగా నీటి వనరులు, నీటి తొట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు వారు పేర్కొన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ తో పాటు ఏటూరు నాగారం వన్యప్రాణి అభయారణ్యాల్లో వచ్చే నెలలో (మే 11, 12) రెండు రోజుల పాటు రాష్ట్ర స్థాయి జంతుగణన చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. దీనికోసం వలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సహకారం తీసుకోవాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. అలాగే అటవీ ప్రాంతాలు, సమీప గ్రామాల్లో ప్లాస్టిక్ నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఫారెస్ట్ అర్బన్ పార్కుల్లో కూడా పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహిస్తామని సమావేశంలో పాల్గొన్న వలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 76 అటవీ ప్రాంతాల్లో అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధి చేస్తున్నామని, హైదరాబాద్ చుట్టుపక్కల 16, జిల్లాల్లో 10 పార్కులను పూర్తి చేశామని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి పీకే ఝా వెల్లడించారు. సమావేశంలో పృథ్వీరాజ్, అదనపు పీసీసీఎఫ్‌లు శోభ, మునీంద్ర, శ్రీనివాస్, అటవీ శాఖ అధికారులు తిరుపతయ్య, శంకరన్, వరల్ వైల్ లైఫ్ ఫండ్ నుంచి ఫరీదా తంపాల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వలంటీర్లు పాల్గొన్నారు.

కార్పొరేషన్ బ్యాంక్
దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్, రోడ్ నం. 7, వాసవి కాలనీ, కొత్తపేట్, హైదరాబాద్-500035.
స్వాధీనతా ప్రకటన
(రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)
తేది: 20.04.2019
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, కార్పొరేషన్ బ్యాంక్